ఆంధ్రభూమి వినోదవ్యాసంపత్రిక
ఆదివారం 7-3-1976

— స్కెచ్ —

రచయితల ప్లా(పా)ట్లు!

"ఒరేసాయి! కొలను పాక వెడదాం రా!" అన్నాను. కాఫీ తాగుతూనే ఓసుప్రభాతాన :

మా సాయిగాడు అదిరి పోయాడు. "ఏవిటీ— అక్క కొలనుపాక చూడ్డవా అన్నాడు ఆశ్చర్యంగా ! అంతకు ముందే వాడు మూడుసార్లు చూసాడు మరి.

"అక్క వాస్తవాలు రాస్తుందిగా— కొలను పాక గురించి రాయాలను కుంటుందేమోరా !" అంది మా చెల్లెరంగ ప్రవేశంచేస్తూ ! దాని మొగుడు పారిస్ వెళ్ళిన దగర నుండీ అది నా ముందు చాలా ధైర్యంగా సలహా లిస్తోంది. ముసుపు యిలాగాడు. నేను తప్పు చేసినా రైటే అంటూ అదీ. దాని భర్త కూడా తలకాయలు తాగి వాళ్ళలా అటూ యిటూ ఊపేవాడు.

మా చెల్లె ఆ మాట అనడం తోటే మా వాడు "ఒసేవ్— నీలా ! "అంటూ గావు కేక పెట్టాడు. అది మా చెల్లి చిన్న కూతురు. వాడి కేకలకు భయ పడ్డట్టు "ఏంటి సాయి మావ ! " అంటూ నీలు పరుగెత్తి వచ్చింది.

"ఒసేవ్ — నీ బట్టలిప్పవే ! " అంటూనే. మా వాడు— అయిదేళ్ళ దాన్ని— లాగు లిప్పడం మొదలెట్టాడు. "అందేందుకురా పెదవా" అని నేను— "అదెవిటిరా—" అని మా చెల్లి అంటుండగానే "నీ చేమ సాయి మావ బ్యాడ్ ! అంటూ లాగు గట్టిగా పట్టుకొని పారి పోయింది నీలు.

"ఏవీ లేదు చిన్నక్కా. అక్కడు కొలను పాక మహాపీఠుని పోజు భూపెడదామని : నీలు బట్టలు విప్పు" అనేగాడు వాడు.

మా వాడు చూడ్డానికి మురళీ మోహన్‌లా ఉంటాడు కాని చేసేపన్లే రాజబాబు చేష్టలే ! వీడికి పెళ్ళి చేసే కాని యీ పోకిళ్ళు మానడు. ముందు ఇండి తీసి కెళ్ళి పెట్రోల్ పోయించు కురా ! " అన్నాను వచ్చే నవ్వు బిగపట్టి సీరియస్‌గా. వాడు కుయ్ కుయ్ అన్నాడు కుక్క పిల్లలా

"ఏవిట్రా— అంటే" పుణ్యం పురు షార్థం. నా భోనగిరి వర్క్స్ కూడా చూసుకుంటా" అన్నాడు.

వాడు మందుల బ్యాగ్ దాన్ని పాముల బుట్ట అంటాడు మా గోపాల్ పట్టుకొని, మా చెల్లె యిచ్చిన సున్నుం డలు. సక్కినాలు పొట్లాం కట్టుకొని బయలు దేరేసరికి పదయింది.

"బాగా ఎండొచ్చింది. పల్చే బప్పుడు చలిచేస్తుందేమో అంటూ మా చెలి నేను మోజు పడి కొనుక్కున్న కాశ్మీర్ కోటు, మెరూన్ మఫ్లర్ తెచ్చి మా వాడి మందులతో నిండి ఉన్న సంచిలో పెన పెట్టింది.

మాకు కారులేదు. కారు మెంటెన్ చేయుగలిగేంత గొప్ప వాళ్ళమూ కాదు నిరుద్యోగ సమస్య మాత్రం మా ప్రాంగణంలో ప్రవేశించలేదు. పద

— రాజీవ

యితే మా యింటికి తాళం. పిల్లలు స్కూళ్ళకు— మేము వీధుల్లో (ఉద్యోగాలకు) నాలుగు నెలల క్రితం మా తమ్ముడు సరం లోపలో. పగం నేవింగ్స్‌తో రాత్‌దూత్ మోటర్ సైకిల్ కొన్నాడు. అదే మా యింట్లో పుష్పక విమానం.

పట్నం పొలిమేరలు దాటంగానే మా సాయి వార్నింగ్ యిచ్చాడు. అక్కా ప్రకృతిలో లీనమై ప్రక్కన్న వా బ్యాగ్‌మర్చిపోకు అది ఎగిరి పడకుండా చూడు ! " అని !

ప్రకృతి మాట ఏమోగాని ముందికి వానన: ఓ చేత్తో నా ముక్కు మూసు కొని, ఓ చేత్తో వాడి ముక్కు మూసి: ఎవిట్రా యిది—' అన్నాను లోపల తెముల్తూంటే. ఉవ్వలోల్లో !

"ఇదంతా మన ప్రజలదే నక్కా ! సిటీ బ్రెట్రిన్స్ క్లీన్‌చేయగా డ్రైనేజ్ నుండి వచ్చింది. ఇది చాలా బలమైన పదార్థము. పొలములకు ఎరువులు గనూ, గాస్ తీయుటకునూ. "సీరియస్‌గా ఉపన్యాసం మొదలెట్టాడు. "నోర్యుయ్— ఎంతక్షణం చాలా దూరం ఉన్నాయి. అని ముక్కు తెరిపాను. అప్పటికి అది అయిపోయింది.

అక్కడినుండి నిజంగానే ప్రకృతి సవాలు చేస్తున్నట్టు చాలా అందంగా కనిపించింది. నాకు ఉసూరు మంది ప్రాణం. ఇంత వేట్టు లాండ్ ఎందుకు సహజ సంపదలు ఉపయోగించుకునే తెలివి లేదా మనకి ! తిండి నీడ లేని ప్రజలు యిలాంటి స్థలాల్లో ఎమ్మిరకాల అభివృద్ధి సాధింపవచ్చు ! నా ఆలోచనలు యీ దృక్పథంలో సాగుతూంటె "నితల పళ్ళు" అంటూ పుష్కోశర్ దగ్గర ఆపు వచ్చాడు. మా సాయికి పరిహారాల రాయుడు అనే పేరు కూడా మాచెల్లె పెట్టింది. "అక్కా— వస్తు ట్ట మాఅంటూనే ఐండి ఆపాడు "ఏమ్మ రాకొట్టాలిరా. యిప్పటికే అలసయ్యిమ తిరిగి చెప్పుదూ" అన్నాను. వాడు అదేమీ వినిపించుకోకుండానే పళ్ళు తీసుకొని "కోటుందిగా అక్కా. కొన్ని అవసరాలు ఎప్పుడూ రావు. దారి కడ్డం వచ్చి విలచిన మంచి అదృష్టాన్ని ఎదులుకో కూడదు." తింటూ వేదాంతం మొదలెట్టాడు.

ఓ పది నిమిషాలు చెట్టు క్రింద కూచుని తిని, మళ్ళీ బయలుదేరాం. ఊళ్ళోకిరాగానే తనకు తెలిసి ఓడాక్టరు గారింటి వద్ద నన్ను దించి "నేను యీ పుడే వని చూసుకు వస్తా—" అంటూ వాడు వెళ్ళబోతూ ఉంటే "ఒరేయ్ సాయి — నా కోటు మఫ్లర్ ఏదిరా?" అన్నాను దిగాలు పడిపోతూ "నేను ముందే చెప్పానా? బేగ్ నిండుగా ఉంది. పైనే పెట్టావుగా ఎగిరి పడుతుందెక్కడో. అందుకే చూడమన్నా. నువ్వేబో కథల ప్లాటు ఆలోచిస్తూ ఉండి ఉంటావు." అంటూ "పోస్లే. వోంట్‌బర్రీ" అని వెళ్ళి పోయాడు.

నేను కథలప్లాటు ఆలోచిస్తున్నానా! అదేంలేదే ! ఒకప్పుడు నాపై ఆఫీసు రచయిత ఉండే వారు. వారు కూడా ఓ సారి యిలాగే అన్నారు. ఆఫీసు పని చేస్తున్నావా. కథలు రాస్తూ కూచుంటున్నావా ! అని నిజానికి వారికి నేనంటే నా పనం పే వాలా మంచి అభిప్రాయం ఉంది. యిష్టం కూడా.

నా దగర కర్లక్కును ఓ రోజు "నీ పనంతా నేనే చేయవలసి వస్తోంది. పనిపిల్ల తల్లిదని ఓనిక పడితే యింకె న్నాళ్ళు— అన్నంటు పని కూడ చేయక పోతే ఎట్లా ! నేను వందుకునే సరికి ఒంటిగంట అవుతుంది ! " అని

(మిగతా 4వ పేజీలో)

రామాయణ గాథ చారిత్రకత

రాముడు చారిత్రక పురుషుడని అంగీకరింపక పోవుటకు కొందరు ఎన్ని యో కారణములను పేర్కొందురు. "అధ్యాత్మరామాయణము, అద్భుత రామాయణము వంటి గ్రంథములు సంకేతమైనవ్రు అవతారవాదము రామునికథ యుందంతటను గోచరించుటలేదా? రామునివంటి స్వార్థరహితము, త్యాగ పూర్ణమునైన తాపస జీవనము గడుపుట మానవుల కస్వాభావికమును అసంభవమును గాదా? రామాయణము నందలి పాత్రల ఆదర్శచరితములకల్పనాగాదా? రావణ కుంభకర్ణాదులు అద్భుతగాథలు దంతాలుగాకచురేమి?" ఇట్టిప్రశ్నలే అనేకము వారిలో ఉద్భవించును. వీటన్నిటికన్న విచిత్రమైనది పురాతత్త్వ శాస్త్రవారి యాలోచనాసరళి. "రామ చరితము చారిత్రకమే అనచో ఇన్ని త్రవ్వకములలో ఎవరునైనను ఏ దైనను ప్రమాణము లభింపకపోయే దేమి?" అని వారి సందేహము.

"ఫిలిలో పర్వతమైన నగరములు గాదా త్రవ్వకములలో లభించుచున్నవి గాని మీ రాముని, కృష్ణుని కాలమునకు సంబంధించిన నగరములు ఛాయా మాత్రముగనైనను ఐయ ల్భ డ లేదు గదా!" అని ఒక ఖండితుని ప్రశ్న.

"పగార్" నాణెములపై చిహ్నములు

ఈ సంకలన్నటికి సమాధానము ఎన్నియోవిధముల ఒసగవచ్చును. కాని "పిలిఫిత్" జిల్లాలోని "పగార్" గ్రామమున లభించిన నాణెము లు తత్సంబంధములను అన్నింటిని సమాప మ్మెనర్చ సమర్థమైనవి. ఇవన్నియును పెండికే. ఇవి పురాతత్త్వ వేత్తల చేత పరిశీలన మొనర్చబడిన "వర్క్ హార్స్‌లో" లేక "అహతముద్ర"ల శ్రేణిలోనికి వచ్చును.

ఈ నాణెములపై సూర్యుని చిహ్నము లు విస్పష్టముగా ఉండుట ఒక గొప్ప విశేషము. కావున ఇవి ఏదో యున్న పెండినాణెములైనను రామని పూర్వజుడగు సూర్యవంశీయు ఇక్ష్వాకు నకు సంబంధించినవనియే నమ్మవలసి ఉండును.

పుష్పకము, సూర్యుడు' ఇక్షువు

ఇట్లే సూర్యునితోటాటు నాణెములపై పుష్ప కవిమానముగూడ ఉన్నచో సూర్యవంశీయుడగు రాముడు ఇక్ష్వాకి వచ్చుట సహజము. ఏలన అతడు పుష్పకవిమానము పైననే లంకనుండి అయోధ్యకు చేరినాడు. ఈ విమాన మున పయనించుచు శ్రీరాముడు దండకారణ్య ప్రవాసకాలమున సీతచే పెంచబడిన పక్షు పక్షులనుగూర్చి తర్పించియుండెను. వాని యందు ఏనుగు, జింక, మయూరము ముఖ్యమైనవి. "పగార్"లో లభ్యమైన ఒక నాణెముపై సూర్యునితోటాటు ఏనుగు, జింకల చిత్రములు. కొన్నింటిపై సూర్యమయూర చిత్రములు నుండుట కేవలము యాదృచ్ఛికమనియే అనుకొనుట సరియగునా? మనిషి సంబంధమే కలదని స్పష్టమగుట లేదా? పుష్పకవిమానముతోటాటు సూర్య, ఇక్షువుల చిహ్నములగల నాణెములు సూర్యవంశ రామునిగూర్చి సంకేతమొసంగుట లేదా?

సీతారాము లక్ష్మణులు

కొన్ని నాణెములపై ఇదువుడ పురుషులు, ఒకస్త్రీమూర్తితోటాటు సూర్యమయూరముల చిత్రము లు గాన్పించుచున్నప్పుడు, వారిని రాముడు లక్ష్మణుడు, సీత అని నిశ్చయించుట స్వాభావికమే గదా! ఇంకను వీని పై రామనామముంకితమై ఉండుటను గాంచినపుడు సందేహమున కాస్కారమే ఉండదు. కావున సీతారామలక్ష్మణుల చిత్రములుగల నాణెములు రామరాజ్యమున ప్రచురితమై ఉండెనని అనుకొనవచ్చును.

ఇది దొంగ నాణెములేల కాకూడదు?

ఈ నాణెములు కల్పితములు (జాలీ) కావుగదా! అను శంకపొడమిన వీటిని 'ఎవరు, ఏ యుద్దేశముతో ఎప్పుడు చేసిరి' అనుప్రశ్న ఉదయించును. ఇందు "ఎప్పుడు" అనునదేము ఖ్యము. రామరాజ్యముయొక్క చరిత్రకనికతన్ప్రభావితమైనప్పుడైతే ఎవరైన 40, 50 సంవత్సరములకు పూర్వము ఇట్టి కల్పితనాణెములు చేసి యుందురు అని అనుకొనిన అది అసంభవమే అగును. ఏలన, నా జెము లు లభించిన త్రావ్రపాత్ర శిథిలములు క్రియాపరిశుద్ధముగ తవ్వితమై, కార్బన్ - సల్ఫేటుగామారి, ఇనుకతో గలిసి నాణెములను పిండిగా ఒనర్చుటకు కారణభూతమైనవి. ఈ ప్రక్రియకు 40.50 సంవత్సరములకాలము కాలము సరిపోదని నిస్సందేహముగ చెప్పవచ్చును. రెండవది:- ఇట్టినాణెములు లభించుట ఇది మొదటిసారి గాదు. కేవలమిచ్చోటనే లభించలేదు. ఇట్టి నాణెములు బ్రిటిషుమ్యూజియమలో ఎన్నో ప్రదర్శించినవి. జాన్ అవిన్, దుర్గాప్రసాద్‌గూడ తమతమ పరిశోధనలందిటువంటి కొన్ని నాణెములను గూర్చి తత్లిఖించినారు. ఈ నాణెములు "సుమ్మా" లేదా "అహతముద్ర"కు సంబంధించి రెండు నాణెము ల వర్గమునకు జెందినవేయని నిస్సందేహముగ చెప్పుచున్నవి. ఈ వర్గమునకు జెందిన నాణెములను కవింగ్‌హామ్ అనువాదు కీ. హా.

(మిగతా 4వ పేజీలో)

హరిజనసంక్షేమచరిత్రలో మరోమలుపు

భారత దేశంలో సాంఘిక సమస్యలు యీనాటివి కావు. ఈ దేశంలో నదులు, గిరులు ఎంత పాతవో యీ సమస్యలుకూడా అంతే పాతవి. అందుచేతనే మన సంఘ సంస్కర్తలు యీసమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం యిచ్చారు దేశం పురోగమించాలంటే ముందుగా యీ సాంఘిక సమస్యలను పరిష్కరించాలి. తొలిరోజుల్లో మన జాతిపిత గాంధీజీ యిందుకు నడుం బిగించి ముందుకొచ్చారు. ఒక కొత్త ప్రయోగముచేసి చూశారు. మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాడానికి ఉన్నతస్థాయి రాజకీయ చర్చలకు ఎంత ప్రాముఖ్యం వున్నదో హరిజన సంక్షేమానికికూడా అంతే ప్రాధాన్యతను ఆయనయిచ్చారు వారిపట్ల ప్రజలలో ప్రేమాభిమానాలు. సానుభూతి రేకెత్తించేందుకై దేవునికి ప్రియమైన వ్యక్తులుగా ఆయన నిర్ణయించి వారికి హరిజనులు అని ఆయనే నామకరణం చేశారు.

నవశకోదయానికి నాంది;

స్వాతంత్ర్యంవచ్చి సంక్షేమ రాజ్యావిర్భావానికి ఒక కొత్త రాజ్యాంగం అవతరణలోకి రావడంతో నవశకోదయానికి నాంది జరిగింది. మనం రూపొందించుకుంటున్న పంచవర్ష ప్రణాళికలు బలహీనవర్గాల అభ్యుదయానికి ఎక్కువగా ప్రాధాన్యం యిస్తున్నాయి. దేశం అన్నివిధాలుగా అభివృద్ధిచెందాలంటే శీఘ్రంగా విద్యాభివృద్ధి జరగడము అవసరం. అందుచేత బలహీన వర్గాలవారి విద్యాభివృద్ధికి సక్రమమైన ప్రయోజనకరమైన విద్యా పథకాలను ప్రవేశపెట్టడం అవశ్య కర్తవ్యం అయ్యింది. ఆ విధంగా ఈశతాబ్ది రెండో అర్థభాగం ప్రారంభం కావడముతో అంతవరకు ఆలక్ష్యం చేయబడుతూ వచ్చిన యీ అట్టడుగు సహోదరుల అభివృద్ధికి అవకాశమైన కృషి ఆరంభమైంది. ఉజ్జ్వల భవిష్యత్తుకు శ్రీకారం జరిగింది.

భూట్టం శ్రీరామమూర్తి
కార్యనిర్వాహక అధ్యక్షుడు,
రాష్ట్రీ హరిజన మహాసభ

జటిలమైన సమస్య:

నిజానికి బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించి వారికి సుఖసంతోషాలను పంచియిచ్చడం అనేది అంత తేలికగా అయ్యేది కాదు. ఇది చాలా పెద్ద పని. హిమాలయాలంత మహోన్నతమైన సమస్య యిది. ఎందుకంటే వారికి రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించడంతో బాటు. వారిలో సాంఘిక పునరుజ్జీవనం తీసుకొని రావాలి. వారి దృక్పథంలో మార్పు తేవాలి. ఆర్థిక పునరావాసం కల్పించాలి. ఇవన్నీ యీసమస్యలో ప్రధాన మైన అంశాలు. వీటన్నిటికీ పరిష్కారము జరగాలి. పైగా భారతదేశ జనాభాలో అయిదో వంతుకు పైగానే బలహీనవర్గాలవారు వున్నారు. దీనిని బట్టే యీసమస్య ఎంతపెద్దదో ఊహించవచ్చు. మన రాష్ట్రంలోనే దాదాపు 60 లక్షల మంది షెడ్యూలు కులాల వారు వున్నారు. ఇంతమంచు ప్రతి చోటా వీరి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే వుంది. పేదరికం స్థాయి కన్న యింకా కనా కష్టంగా బ్రతుకు వెళ్ళదీస్తున్నారు. వారి జీవనసమరం ఒక దయనీయ గాథ. దానికి అంతం లేదు. అనాదిగా వారు సమస్యలతో సతమతయ్యోతూనే వస్తున్నారు. మన సమాజంలోని అనాథల్లాంటి యీ అసహాయ వర్గాల అభ్యుదయం కోసం ఏ చర్య తీసుకోవాలన్నా దానికిముందుగా మరికొంత కృషి జరగాలి. పెనకటి సాంప్రదాయాలూ, అలవాట్లపల్ల ప్రజలలో కరడుగట్టిన చాందసభావాలను, అభిప్రాయాలను ముందుగా మార్పు చేయాలి. అట్టడుగు ప్రజల దయనీయ సామాజికజీవనవిధానాన్ని సరిచేయవలసిన అవసరాన్ని ప్రజలు గుర్తించేట్టు చేయాలి. వారిలో పరివర్తన తేవాలి.

మానసిక పరివర్తన:

కేవలం చట్టంచేసినంతమాత్రంచేత అకస్మాత్తుగా వీటన్నిటినీ సాధించెయ్యగలం అనుకోడానికి వీల్లేదు. పంథా దృక్పథంలో మార్పు రావాలి. అది పైపై మార్పు కాదు. నిజమైనమార్పు రావాలి. అంటే మనం కేవలం చట్ట పరంగానేకాక యీసమస్యను సాంఘిక ఆర్థిక దృక్పథంతో పర్యావలోకనం చాలి. విజయమే, 1947 తర్వాత యీవిషయంలో మనం ఎంతగానో కృషిచేశాం అయితే యింకా చేయవలసినదిహాడా చాలావుంది. అందుచేత యీసమస్యను మనం చిత్తశుద్ధితోనూ, యిది అత్యావసరం అనే సత్యాన్ని గుర్తించానే అలోచించి, దీని పరిష్కారానికి ప్రయత్నించాలి.

బలహీనవర్గాల సంక్షేమం కోసం పంచవర్ష ప్రణాళికల క్రింద ఒక వాస్తవమైన ప్రణాళికాబద్ధమైన కృషి ప్రారంభమైంది. ముఖ్యంగా మరీయటి పలి కాలంలో ఈ కృషి మరింత వేగాన్ని పుంజుకొని యింకా ఎక్కువగా విస్తరించింది. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రకటనతో మన కృషిని మరింత తీవ్రం చేయవలసిన అవసరం యింకా వేగవంతం చేయవలసిన అవసరం ఏర్పడింది.

మరింత కృషి అవసరం:

మనరాష్ట్రం యీవిషయంలో అగ్రగామిగా పురోగమిస్తున్నందుకు నేనెంతో గర్విస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సహకార ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటు చేయడంతో బలహీన వర్గాల నవ శకోదయానికి నాంది జరిగినట్టుగా పేర్కొనవచ్చు. తమ ఆర్థికాభివృద్ధికి దోహదంచేసే ప్రయోజనకరమైన పథకాలను వీరు చేపట్టేందుకు సంస్థాగతమైన ఆర్థిక సహాయాన్ని యీ షెడ్యూలు కులాల సహకార ఆర్థిక సహాయ సంస్థ అందజేస్తుంది. విద్యా సంబంధమైన రాయితీలు తదితర సౌకర్యాలు కల్పించడం భూదానతిలేనివారికి భూములను పంపిణీ చేయడం, ఇళ్ళ స్థలాలకు సంబంధించిన పట్టాలను యివ్వడం మొదలైన సహాయ కార్యక్రమాలు యిటీవలి కాలంలో బాగా ఎక్కువయ్యాయి. అయితే యిన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ బలహీన వర్గాలవారి సమస్యలు, ముఖ్యంగా హరిజనుల సమస్యలు యింకా పరిష్కారం కావలసినవి ఎన్నో వున్నాయి.

మహాసభ ముఖ్యాంశాలు:

షెడ్యూలు కులాలవారి ఆర్థికాభివృద్ధికి, విద్యాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత శక్తివంతముగా, మరింత ప్రయోజనకరంగా అమలు జరిపేందుకు పథకాలను రూపొందించే ఉద్దేశంతోనూ, అస్పృశ్యత నిరోధ చట్టాన్ని గట్టిగా అమలు పరిచేందుకు తగినమార్గాలను రూపొందించే వుద్దేశంతోనూ. 1976 మార్చి-ఏప్రిల్‌లో హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హరిజన మహాసభ ఒకటి ఏర్పాటుచేయడం జరుగుతున్నది ప్రజలలో పునరాలోచనకు దోహదం చేసేవిధంగా ఈ సందర్భంలో ఒక సదస్సు ఏర్పాటు చేయబడుతుంది. సాహిత్యం, లలితకళా రంగాలలో సుప్రసిద్ధులైన యీషెడ్యూలు కులాల వ్యక్తులను, హరిజనోద్ధరణకు, హరిజన చైతన్యానికి జీవితాన్ని అంకితం చేసి కృషిచేస్తున్న ప్రముఖ నాయకులను యీసందర్భంగా సన్మానించడం జరుగుతుంది. ఒక ఎగ్జిబిషన్, కవి సమ్మేళనంకూడా నిర్వహించబడుతాయి దీనికితోడు యీమహాసభకు తగినట్టుగా ఒక సావనీరు కూడా ప్రచురింపబడుతుంది.

ఈ మహాసభ దేశ వ్యాపితంగా జీవితంలో ప్రముఖ స్థానం వహించిన అనేకమంది సుప్రసిద్ధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిపర్యులు, ప్రముఖ సాంఘిక సంస్కర్తలు, యింకా దేశంలోని వివిధ ప్రాంతాల సోదర ప్రతినిధులు యీసమావేశానికి హాజరై, రెండు రోజులపాటు జరిగే యీచర్చలకు మరింత పుష్టినీ, ప్రయోజనాన్నీ, అధికాన్ని కలిగిందగలరు. నిరంతరి కార్యకలాపాలనూ రూపొందించేందుకు, వాటిని సమన్వయపరిచేందుకు విస్తృతమైన ప్రాతినిధికమీద దగ్గర దగ్గర పదీ ఉప సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉప సంఘాలన్నీ ఎప్పటికప్పుడు సమావేశమయి ముందు జరగాల్సిన పనులను గూర్చి చర్చిస్తున్నాయి.

ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హరిజన మహాసభను దిగ్విజయంచేసి భవిష్యత్తులో చిరస్మరణీయంగా నిలిచిపోయేట్టుచేయాలని ప్రజలను, షెడ్యూలు కులాలవారికి నా హృదయపూర్వకమైన విజ్ఞప్తి చేస్తున్నాను.

JS/GCM-4M-2A



7-విటమిన్ల ఫార్ములా
ఆరోగ్యం మరియు పెరుగుదల కోసం
అమూల్ మిల్క్ ఫుడ్ పాపల కొరకు

ప్రోటీన్, కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థం, అవసరమైన విటమిన్లు మరియు ఖనిజ పదార్థములు కలిగియున్నది. పసిపాపలకు మొదటివారం నుంచే కావలసిన సరైన ప్రమాణంలో. విటమిన్ ఎ శక్తి కాంతి కొరకు, విటమిన్ బి బలమైన నరములను సమకూరుస్తుంది. విటమిన్ బి ఆరోగ్యకరమైన నోరు. నియాసినమైడ్ ఆరోగ్య కరమైన చర్మము కొరకు. మరియు అడుగుదల చర్మము చేయుటకు శక్తి కొరకు. విటమిన్ బి కండరాలకు విశ్రాంతి నిస్తుంది. విటమిన్ సి అంటువ్యాధులు రాకుండా నిరోధిస్తుంది. విటమిన్ డి ఎముకలను గట్టి పరిస్తుంది.

ఉచితం
మహారాష్ట్ర లేదా కర్ణాటకములో అమూల్ పేరు లేక పోషణం 50 పైసా స్టాంపులు అతకబడి పరిక్ర్రాయండి: పోస్టు బాక్స్ 10124, బొంబాయి-400 001.
ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, తమిళం, తెలుగు, కన్నడ యీ ఆరు భాషలలో వారికను.

రామాయణ గాథచారిత్రకత

(శివ పేజీ తరువాయి)

600 నుండి 200సంవత్సరములవరకు గల కాలమునకు సంబంధించినవిగ నిశ్చయించినారు. కొన్ని పరిశీలన పరిస్థితులలో క్రీ. పూ. చేయు సంవత్సరములు కాలమువరకనియు అంగీకరించినారు.

సింధులోయలిపి

ఈ మధ్యకాలమందే ఈ నాణెము అను రామభక్తుడగు ఏరాలో లేక మహాదివతియో తన కొండ్యుడగు రాముని పేరు చెలామణి చేయుటకు నని తలంచినచో, వీనిపై సింధులోయ లిపియందు (సిరాడి) తంపడ ముగ ముద్రించినదాదిని రాముని పేరు సమర్థించుచున్నట్లు?

పై మూడు చిహ్నములందు మొదటిది "ర" పరిమళ రెండవది "అ" మాత్ర మూడవది "మ" కారము సింధులిపి ఉపయుక్తి కాలావధియందు ప్రచలితమై ఉండెననునది నేటికిని నిర్ధారణకాలేదు. రెండవది. ఈ రుకు పక్కనా కృతిగల "మ" కారము "సుమేరి" ప్రత్యకాలలో లభ్యమైన సింధుముద్రలందు గానవచ్చును. అవి డామర్ మేకే అభిమతాను పాతము కనీసము క్రీ. పూర్వం 2800 కాలముపై ఉన్నవి. మొహంజోదారో ప్రత్నశేషములందు లభించిన ముద్రలందును రామనామసముగలవి చూచితిని కాని వానియందలి "మ" కారము మార్చుతెందిన సింధులిపికి వలెనం దించినది. ఇంకేగాక "సుమ్మా" చిహ్నసుగల నాణెములందు సింధు లిపులలోని అతిప్రాచీన తమ లిపి యందుండు "మ" కారముగూడ నాకు గాన్పించినది.

కావున ఈ నాణెముల కాలము క్రీస్తుకన్న వేల సంవత్సరములకు పూర్వమని నమ్మవలసి ఉండును. ఆ కాలమునందెవ్వరికిని రామనామముగల దొంగ నాణెముల నిర్మాణావసరమే గావరదు. కాని, ఇంతటి సుదీర్ఘ శాతకాలమున రాముల కి సంప్రదాయము వెలసి ఇట్టి కార్యమునొనర్చి యుండెననుట యుక్తి సంగతమగదు. ఏ ఆ ఆ కాలపు సమాజమందు రామునికి అవతారమాన్యత లభించుటయు, ఆతకారాధ్య దైవముగ స్వీకరింపబడుటయును సంభవ్యమే.

ఓంకారము రాముడు

"పగార్" గ్రామమున లభ్యమైన నాణెములందు ఒక బాణిపై రామ-ఓంకారముల సమీకరణగలదు. అందు వలన రామావతార మాన్యతా ప్రారంభము నంగీకరింపవచ్చును. ఈ నాణెములపై అదే సీతా రామ లక్ష్మణుల మూర్తులును, మయూరపింఛము గలవు. తేడా ఏమనగా ఓంకారముతోబాటు "రామ" శబ్దముగూడ దాని "మ" కారమును ఉపయ వివరముగా నెలచునట్లు అనగా (ఓ విడి) చిత్రితబడియున్నది.

ఈ చిహ్నములందు మొదటిది "ఓం" గోళాకారముగను, చివర "మ" కారము తుతుష్కోణాకారముగనుగలదు వీని మధ్య "అ" అణుమాత్ర దండాకారముగనుండి దానిపై "ర" కారము గలిగియున్నది. ఇట్టి నాణెములు పూర్వమ్ము అప్పుడప్పుడు లభ్యమైనవి. 'జాన్ అలెన్' బ్రిటిష్ మ్యూజియం సంగ్రహించిన నాణెములకు నేటికి 50 సం.కు పూర్వమే వివరణాత్మక సూచీ పత్రమును విస్తరపరచియుండెను. అందు లోను ద్వితీయవర్గమునకు తెలిసిన నాణెము (సం 55)పైన ఇవ్రక్రియూరు లును. ఇదే వాతయుగలదు. 1834 లోని న్యూమిస్మేటిక్ సప్లిమెంటులో (బెంగాల్ ఏసియాటిక్ సొసైటీవారి ముఖ్య పత్రిక ఇట్టిపే కనీసము రెండు నాణెముల గూర్చి (ప్లేటు నం. 27, 114, 1145) ప్రిన్సెప్ దుర్గాప్రసాద్ ఉల్లేఖించియుండిరి. ఈ నాణెముల స్థి యి ఒకే స్థానమునందుగాక బీహార్, ఉత్తరప్రదేశ్ మొదలుకొని ఉత్తరాంధ్రకు లభించినవి.

కావునను సింధులోయ లిపిలో ఉతు ష్కోణాత్మక 'మ' కారము వాడుకలో నున్న కాలమున రామనామ, ఓంకారముల సమీకరణము ప్రారంభమైనట్లు నిశ్చయించవచ్చును. కాని అదేకాలమున లభ్యమైన కొన్ని నాణెములపై త్రిమూర్తి, మయూరపింఛముల చిత్రము లతోబాటు రామనామముగూడ అంకితమైయున్నది. ఓంకార చిహ్న మైకతనులేదు ఈ పదమగు రెండురకముల నాణెములు 'పగార్' గ్రామమందును లభ్యమైనవి.

ఈ నాణెములు భవతునివా ?

సాహిత్యమున లభ్యమగు రాముని అవర్ణనీయమునుబట్టి అతను స్వయముగ తన పేరును ఓంకారముతో జేర్చి కొని యుండనమట అనంగతముగ గనిపించుచున్నది. ఇంతగొప్ప కార్య భారమును వహించినవాడొక రామ భక్తుడేమ ఉండవలెనని నా ఊహ. ఇట్ట వ్యక్తి శ్రీరాముని 'రామ' స్థానమునకన్న అత్యున్నత వ్యక్తి స్థానమున గుర్తుంచుటకు ప్రయత్నపడుగుచున్నట్టి కాలమువాడై ఉండవలెను. ఇట్టి మహాపురుషుని పైన తనపుడు మనిష్యుడికి కేవలము భక్తుడే గోలరించును. ఏలన ఆతడు రాముని కాలమునందే రామ భక్తుడై రామునికి మీరు రామరాజ్యస్థాపనము ఒనర్చిన భాగ్యశాలి. కావున ఈ నాణెములు భవతునివా ? కావు. ఇవి ప్రచలితములు అయిఉండుట. సంభవముగూడాలదు.

దీనిని ధ్రువపరచుటకు ఈ నాణెములందే సంకేతము లభించును. వీని వెనుక భాగమున రెండుపాదములు. పాదుకల చిహ్నములుగలవు. ఇదేగాక నెమలి క్రింద సింధులోయ లిపిలో తల క్రిందులుగ ఉన్న నాలుగు 'ఉ' కారములుగలవు. ఇందు రెండుఉకారములు మయూర పిఛములని ఎంచవచ్చును. క్రింది రెండు ఉకారములు పాదుకల చిహ్నములుగ తోచును. ఉపరి భాగమునగూర్చున్న మయూరపింఛము స్వయముగ తుతుష్కోణంచవచ్చును. వైదిక సాహిత్యమున ఉపకారము జ్యోతిర్వాచకమే ఉన్నది. రామభక్తుడగు తులసి రామునికి పాదుకలు సిద్ధంచేయుటయు జ్యోతిర్మయాధారమై ఉండెను. అని రోదిరుడు. తుష్టుడునగు నాతని కవి కేవలము 14 సంవత్సరముల వరకేగాక యావజ్జీవితమును మార్గదర్శన మొనర్చినమట సత్యదూరము గాలాదు.

ఇవి ఆధునికతములు కావు

ఈ నాణెము లభ్యప్రాచీనము లనుటకు "పగార్" గ్రామ ఘనిధియే ప్రమాణము. ఇందలి ఒక నాణెము రామ రాజ్యపు ఉద్యాన కల్పనకు ఉత్తమ చిహ్నముగ నున్నదని పరిశోధకులు నిశ్చయించుచున్నారు. స్థూలముగ జూచినను మూడ్యుతితోబాటు వృషభ, మృగములతుద్య సింహముందుటవలన రామరాజ్యమును పులి. మేక ఒకే రేవునందు నీరుత్రావుచుండెడివను ఉదాత్త భావము ప్రకటిత మగుచున్నది. సింహము ఉత్సాహముతో తోకను పైకెత్తి జ్యోతిర్వాచక నీలగువును మూర్చొనుచున్నట్టును, ఇందు ఓంకారమును రామునికి అవతారమాన్యత లభించుటయు, అతకారాధ్య దైవముగ స్వీకరింపబడుటయును సంభవ్యమే.

"పగార్" గ్రామమున లభ్యమైన ఒక నాణెముగూడ లభ్యమైనది. మరొక దానిపై "ఓం" సూర్య చిహ్నములతో బాటు అజనామము అంకితమై ఉన్నది ఇందలి విశేషమేమన దిపిపెనున్న "ఓం" ఏదములోని "మ" కారము తుతుష్కోణాకార మకారముకన్న పూర్వి పుది. ఇది రోమన్ లిపి లోకల మకారమును పోలియున్నది. సింధు లోయ లిపి పఠన ప్రసంగమున దాని యందును ఇట్టి మకారమే గోదరించు చున్నదని తెలిసికొంటిని. ఈ లిపు లందలి ప్రాచీనతమగు మకారము ఈ నాణెములపై నుండుటవలన ఈ విదమగు కొన్ని నాణెములు (రెండు విధిన్న స్థానములందు అవవాద రూపమున లభ్యమగు ఒకటి లిపికి చెందినవి) సింధు సభ్యతా కాలపు ప్రాచీన తమ యుగమునకు సంబంధించిన పమటకు ప్రబలప్రమాణము. ఈ లిపి బహుశః సింధు సభ్యతా కాలమునకన్న పూర్వమే ప్రచారమున ఉండవచ్చును.

కావున విద్వాంసులు ఈ నాణెములు త్రేతాయుగపు భారతీయ రాజ్యమునకు చెందినవని రుజువుచేయుటకు అయత్నమై ఉండవలెను. దీనికొరకు "పగార్" గ్రామమున లభ్యమైన మ్రాదలన్నింటి అధ్యయనము కూలంకషముగ ఒనర్చుట అవసరము. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వమింతకై తగిన సౌకర్యములు సమకూర్చగలదని ఆశింపవచ్చు.

సింధులోయ లిపికి ఆధారము

ఈ నాణెముల పరిశీలనమువల్ల సింధులోయలిపి పఠనమునమునకు స్పష్టిచేకూరుచున్నది. ఏలన, వీటిని నేను సింధులోయ నాగరికతకు సంబంధించిన 2500 నాణెముల అధ్యయనా నంతరము నిర్ధారించిన వర్ణమాల ఆదారముననే పరిశీలించినాను. పరిహర్వర్ల్ద్రితేవంటి సామ్రాజ్యవాద లేఖకుల లభ్యపూరితే ఈ శతాబ్ది ప్రారంభమున పేశర్ శాల్డర్, పాదర్ హెరాస్, జాన్ మార్షల్, వీలర్వంటి విద్వాంసులు ఆరంభించిన పద్ధతిని అనుసరించు స్వదేశ, విదేశ విద్వాంసులు దీని సంగీకరింపరని అనుకొందును. వీరి ఆలోచన పరకీయ వ్యతిరేకముగ 'Latest Light on Indus Civilization' అను గ్రంథ లేఖకుడు మనదేశపు విద్వాంసులకు హెచ్చరికచేసినాడు. అనను విదార్థకర విషయమేమన 1898లో సింధులిపి సంబంధ పరిశోధనపై తుర్కజరిగిన సదుడు 'కేంబ్రిడ్జ్'లోని ఒక ప్రొఫెసర్ భారత ప్రభుత్వమును భయపెట్టుటకై వ్రాసినలేఖలో "సింధునాగరికతను అర్యవాగారికతగ రుజువు చేయుటకు ఉత్తర భారతదేశమున గనిపించు అస్థిపంజరాలు జాడ అవశుద్రవిధి సంస్కృతి ప్రతిపాదనమెడ భయంకరమును, శక్తిమంతమైన విరోధము ప్రదర్శితమగుకాగలదు. దీనికి ప్రతీకారముగ ఇట్టి వ్యతిరేకతయే దక్షిణమునను ప్రదర్శితముగాగలదు" అని పేర్కొనినాడు. కాని రిమారమ 80.85 సంవత్సరములు నుండి సింధు నాగరికతను ద్రవిడ నాగరికతగ పేర్కొనుచున్నను ఉత్తరభారత దేశమున దీనికి విరుద్ధముగ నెట్టి ప్రతిక్రియయు జరుగకపోవుటయే ఈ కథనము భ్రమపూరిత మైనదనుటకు స్పష్టమైన నిదర్శనము వస్తుతః ఈ కేంబ్రిడ్జి ప్రొఫెసర్ కథనము ఒక సత్యమును ప్రకటించుచున్నది. ఏమన భారతదేశపు ఉత్తర, దక్షిణ ప్రాంతముల మధ్య విరోధముగల్పించుటకు సామ్రాజ్యవాదులు విస్తృత పూర్వమైన రీతిలో ఏ కుట్రను నెడిపిరోదానికి ఎట్టి పరిస్థితిలోను అవకాశము కలుగనీయదని కొన్ని శతకుల ప్రయత్నమొనర్చుచున్నవి. మన విద్వాంసులు జాగరూకులై ఈ సామ్రాజ్యవాద విద్వాంసులచేతిలో కీలుబొమ్మలు గాకుండ నుండుట దేశమునకెంతో అవసరం.

రచయితల ప్లా(పా)ట్లు!

ఓరల్ వార్నింగ్ యిచ్చునని "కథ వ్రాసుకుంటున్నారేమో మేడమ్ !" అందుట బాటుగా ఉత్పాదులలో!

ఆఫీసులోని యాంత్రికమైన అలో ఆలోచనలకూ, వాస్తవ జీవిత నిద్దాంత సంఘర్షణకూ, సమన్వయం ఎక్కడా? ఆ రాతరాస్తూ యీ రచన టేయగలమా ! నా కలా సాధ్యం కాలేదింత వరకూ !

నా ఆలోచనలు యీ పరిధిలో తిరుగుతూండగానే మా వాడు వచ్చాడు "ఇదేనీ టక్కా-యిక్కడే ఉన్నావే! లోపలకి వెళ్ళలేదేం? ఇంకా కోటు గురించే ఆలోచిస్తున్నావా ?" అంటూ జవాబు చెప్పే వ్యవధి యివ్వకుండానే ప్రశ్నల పరంపర వేసేశాడు. నిజానికి ఆ ఆలోచనలోనే కాలం ఎంత గడిచిందీ తెలియలేదు. అప్పటివరకూ నా ప్రక్కనే లెదీ మీద కూర్చున్న ఆమె, డాక్టరు గారు సవవానికి పుట్టింటికి వెళ్ళండనీ నాలోజులు వరకూ రాదని చెప్పింది. ఆమె తప్ప ఆ యింట్లో మాకింకెవ్వరూ తెలియదు "పరే వెళ్ళరూరా !" అని మా పాయి అనగానే లేచాను. తన్నగా వాడు బస్ స్టాండ్‌కి తీసికెళ్ళి లేడీస్ వాయ్‌రూమ్ చూపెట్టాడు. ఆ తరువాత హోటల్‌కి వెళ్ళి అన్నం తిన్నాం.

ఆ సమయంలో నిజంగా మా తమ్ముడిని మెచ్చుకోకుండా ఉండలేక పోయాను. నేను చాలామంది విద్యావంతులైన పుగవాళ్ళను చూసాను. గవర్నమెంటు ఏ రోడ్డుప్రక్కకో వెళ్ళి, వాళ్ళ అవసరాలు తీర్చుకుని వస్తారు. కాని పక్కన తపనో ఎక్కడానికే అవసరాలు గుర్తించరు. అదిగా లంటే తక్కువ తనం అనుకుంటారో లేక అలాంటి అవసరాలు స్త్రీలకు ఉండవనో అర్థంకాదు. మా తమ్ముడికి వెయ్యికి పైనే జీతం ఉంది. అయినా యింట్లో కూరలనుండి కిరణనాయిలు వరకూ. పిల్లల్ని స్కూలుకు దిగబెట్టడం నుండి లాగులు కొనడం వరకూ ఏవని అవసరమైనా చేస్తాడు. కొటెలు కూడా—! నిజంగా గర్వించాడూ !

మళ్ళీ ప్రయాణం సాగిందాం. అరయింది. చలి మొదలయింది. బాగా చీకటి పడిందికూడా: "ఒరేయ్-వెనక్కి పోదాంరా !" అన్నాను. "ఎందుకక్కా-ఇక్కడ వాకు ఒక్కగంట పని ఉంది. మరో అర్థగంటలో కాలు పాక తీసుకు వెడతా !" అన్నాడు. నన్ను తన మిత్రుని మందుల దుకాణంలో కూచోబెట్టి, తన పనికి వెడుతూ :

నేను కూచున్నప్పుడు దుకాణంలో ఒక్కరూ లేరు. పాపు యజమాని తప్ప. అందుకే కాస్త బిడియపడి లోపలకు వేసినకుర్చీ బయటకు ఆరువు కొని రోడ్డు కనిపించేలా కూచున్నాను. ఇక చూడండి: నాకు పైనప్ ట్రబుల్ ఉండడంతో తుమ్ములు మొదలయ్యాయి. పాపుకు ఒక్కొక్కరూ రావడం "బిక్స్" "స్ట్రెప్సిల్స్" అడగడం: అంతా పోరలు. వాళ్ళంతా బహుశా మాసాయియాడువాళ్ళే అయుండొచ్చు. కాని ఒంటరిగా కూర్చున్న నన్ను చూసి చేసే వెకిలి చేష్టలు, ఒక పిల్ల వాడు వచ్చి "నిరోల్" పేకెట్ అడిగాడు. ఐటు చూస్తూ, నేనెంత చిన్న దానిగా కనిపించినా అసిల్లవాడికంటే తప్పకుండా పెద్దదానే అనిపించాలి. ఈ యువతరం-దేవు యీ భారత దేశానికి భావితరం-నేర్చుకునే విద్య మర్యాద ఎంత బాగుంది ! అందునా యీ అంతర్జాతీయ మహిళా దశాబ్దంలో ఒక ఒంటరి స్త్రీకి చూపించే గౌరవం యిదా !

"ఎక్కడినుండి తెచ్చావ్! మద్రాసా-సారథీ స్టూడియోసా ! ఫలానా లాడ్జిలో దిగిందా! వంద-రెండు." స్త్రీ శీలానికి పేలంపాట ! దుకాణం ముందు గుంపు-నవ్వులు-మాటలు-వారూ నా తమ్ముళ్ళే! అంతవలిలో నాకు చెమట్లు పోస్తున్నాయి. పాపం. దుకాణంవాడు రెస్ట్‌లెస్ అయిపోతున్నాడు. ఏ మన్నా అనాలంటే పిల్లగాళ్ళు భయం. అయినా ఆవన్నీ వ్యంగాలు. విన్న కాదంటే!

"లోపల కూర్చుంటారా అమ్మా !" అన్నాడు పాపు యజమాని చివరకు. నేను తలూపాను. అంతలో మాసాయి వచ్చాడు. మాటలన్నీ ఐందయ్యాయి. ఎక్కడి వారక్కడ జారుకున్నారు. ఇద్దరు ముగ్గురు మా సాయిని సంతకి పర్యంతం చూసారు. వాడు నా తమ్ముడని అనుకొని ఉండరని వాళ్ళచూపుల పల్లె తెలుస్తూనే ఉంది.

వాడు బాగానే తిరిగి బయలు దేరాము. వాడి వెనుక కూర్చుంటే అప్పటివరకూ వెకిలిమాటలు కొంటే చేష్టలు చేసిన మగపిల్లలంతా చూస్తూ ఉన్నారు. నాకూ వాడు ముందుంటే ఏం భయం అనిపించలేదు. ఆహా! స్త్రీ! నీకీ దేశంలో ఎంత స్వాతంత్ర్యం ఉంది! అసలు నీ అంతర్యం ఎంత ఎత్తున ఎదిగింది! మానసికంగా నీదు నీవే నీ గురించి ఆలోచించుకొని యీ పురుషుడి రక్షణ లేకుండా స్వయంగా ధైర్యంగా నిలబడలేక పోతున్నావ్! చిచీ, నిలబడ నిస్తాడంలేదని ఏడుస్తావ్! సిగ్గులేక—

నాకు ఉక్రోషం వచ్చింది - ఏడుపొచ్చింది.

మైము ఏదే అయినా జీతాకాలం చీకట్లు చిట్లంగా అలుముకున్నాయి. కాయ కాయగా గ్లాసు మూసుకుంటే నిద్రపట్టా ఉండడానికి మాసాయి వాడి స్వెట్టర్ నాకిచ్చాడు. అయినా చెంపలు గజగజ వణికిపోతున్నాయి. గాలికి కంట్లుమంటలు. మధ్యలో పురుగులు. వీడెలా డ్రైవ్ చేస్తున్నాడో-స్వెట్టర్ కూడా యిచ్చాడు.

కలలుగన్న కోలను పాకపచ్చింది. కేవలం కవిత్వం పక్కిలో రాయడానికే గాని నేను కలలు కనలేదు. అలయం ప్రాంగణంలో ఆగాం. దేవాలయం చాలా పెద్దది. కొచ్చాత్తి దీపకాంతిలో మహాపీఠపు విగ్రహాలు. ఆ సల్లరాతి విగ్రహాలకు అక్కడక్కడా బంగారు తొడుగులు. కంట్లు ఆరిపైన ఎవరార్జిన్ అట !

"ఇంతేనా? యిక్కడి చూసేది!" అన్నాను నీరసంగా. "అక్కడ పాడుబడిన గోడలలో — విరిగిపోయిన బొమ్మలు-సారీ-బొమ్మలు కాదే-కళా ఖండాలు ఉన్నాయి! — మా వాడి మాట పూరి కాకముందే "ఇక ఓపిక లేదు. విరగనివి చూసాడుగా. యింక విరిగినవి ఎందుకులే పద." అన్నాను.

వాస్తవాలు రాయాలంటే బాగానే ఉంది కాని యిందులో ఉన్న వాస్తవం ఏమిటే ?- విగ్రహాలు సల్లరాతిలో చేయబడినవనీ దానిపై బంగారు తొడుగులు అక్కడక్కడా ఉన్నాయనీ అని అందగా భగ్నగా పెరుగుతున్నాయనీ రాయడమేనా! అది ప్రజలకూ పాఠకులకూ ఎంతవరకు ఉపయోగిస్తుంది! ఒక కావ్యంలోని ఓ మహాకవి వర్ణన గుర్తుచ్చింది. ఒక అందమైన స్త్రీని వర్ణిస్తూ "కంట్లు కలువరేకుల్లా పువ్వు దాసిమ్మ గింజల్లా పెదవులు దొండపండ్లలా !" ఉన్నాయన్నారు. ఓ చిత్రకారుడు కలువరేకులు రెండూ దానిమ్మ గింజలు పదహారు రెండు పండ్లు మధ్య కనిపించేలా బొమ్మవేస్తే ఆమె ప్రపంచ సుందరిలా కాదుగాని కనీసం సజీవ పదార్థమా తేల్చుకోవడం కష్టమయింది. ఈ అతిమోతుల వర్ణనలు మాత్రం ప్రజలకూ పాఠకులకూ ఉపయోగమా !

ఈ మధ్య నేను రాసిన ఓ కథ చాలామంది ప్రశంసలనందుకుంది. పేరెట్టి కథ అన్నారు. మూడనమ్మకాలకు గొడ్డలిపెట్టు అన్నారు. కాని నా మిత్రులాలు ఒకామె మాత్రం "ఇది కథా.పేరొచ్చిన తరువాత ఏ పిచ్చిగీతగీసినా ప్రచురిస్తారు." అందామె కసిగా :

పత్రికలలో ప్రచురింపబడిన కథలు లంకా రచయితలు కాదు. (పుస్తక రూపంలో మార్కెట్లో రాసేటి ఉన్నవారిని కవులు కారు అనుకోండి, కూడా అవి వెకిలి. కాకపోతే ఏదైనా-బాగుంది-బాగుండలేదు - అన్నప్పుడు దానిని బోధహరణగా విమర్శిస్తే ఆ రాసినవాళ్ళు బాగుపడే - పకోశం ఉంటుంది. పాఠకులకూ మంచి కథలు చదవగలిగే అర్హతం కలుగుతుంది. అంతేగాని పదాలగారడీతో పేరూ పల్లకీలో కూచోబెట్టి తాళలహారాలు హారించి. అలా అలా అందలెంబెలుగా రాలు సృష్టించిన స్వరానికి పంపేసి, మనుష్యులమని మరిపింపజేసి "అతిథుల్ని" "అది దంపతుల్ని" చేసే రచయిత్రులు ఉహాలపుటల్లో విహరించేవారు ....

"నీ యిదేం కథ !" అనకుండా-వాస్తవ జీవిత కట్టుబాటైన సత్యాల పూర్వాపరాలు ఆలోచించగలిగి పరిష్కారం అంగీకరించగలిగితే బాగుంటుంది కదూ !

ఆలోచిస్తున్నాగేనా కంట్లుమంటలు నడుంనొప్పి-ఆకలి వచ్చింది. ఇల్లు చేరగానే "స్నానాలు మానెడతానని తీసుకెళ్ళాడు. ఏ వుందిక్కడ - కొత్త పెడవా" అన్నాను. "అలా అనకే. అందరూ నాకు వీపోలికలే అంటారు" అన్నాడు. నిజమే మరి. ఉన్నురంటూ మంచంమీద వాలితే మాదెల్లి తమ్ముడు చెరో కాలు లాగుతున్నారు.

నా ఆకలు అర్థంచేసుకొని అడుగడుగునా ఆత్మీయతతో అనురాగంతో ప్రోత్సహించే వీరే లేకపోతే నేనేమిటి. నా కథలేమిటి !

హాలీవుడ్: నాడూ-నేడూ

చలన చిత్ర చరిత్ర

ఫ్రెడ్‌రిక్ అనే ఒక ఊరూపేరూ లేని నటుడు 1893లో ఓ ప్రదర్శనంగా మూ వీ కే మె రా ముందు "తుమ్మాడు"అతని"తుమ్ము"మహాత్మ్యమేమోగాని చలనచిత్రకళ ఒకయంత్ర వ్యాపిపలె యావత్ప్రపంచం వ్యాపించింది. మేటి అమెరికన్ శాస్త్రవేత్త జేమస్ ఎడిసన్ తెర్రపై స్టిల్‌పోలు కదిలే ఉపాయం కనిపెట్టాడు. చలన చిత్రకళకు అదేగాన్వ ఇబారంభం వాటినుంచి నేటివరకు ప్రపంచం అంతటా కోట్లాది సినీమా ప్రేక్షకు అను ఈ కళ నవ్విస్తున్నది. కవ్విస్తున్నది. ఏడిపిస్తున్నది. అరిపిస్తున్నది. ఉద్రేకపరుస్తున్నది. ఉత్తేజితుల్ని చేస్తున్నది. ఆకట్టుకొంటున్నది. అ ఫదంగా సినీమాలు-ఒక పరిశ్రమగా ఒకకళగా ఒక కళల కార్ఖానాగా-సినీ ప్రేక్షకుల జీవితంలో భాగమైనాయి.

1900వరకు సినీమాలు కొనొకవింత గనుక, జనాన్ని ఆకట్టుకొన్నాయి. కేమెరాలవైపుకు సూటిగా రైళ్ళు పరుగెత్తటం అసంఖ్యాకమైన జనాలు గుంపులు గుంపులుగావరుగుగుబుతియ్యటం. నేనలకవాతు. ఉత్తుంగ శిఖరాలనుంచి పడే జలపాతాలు తెరపీద కొత్తగా చూస్తున్నప్పుడు ఎవరికి మాత్రం ఒళ్ళు జలదరించదు, 1903లో ఎడ్విన్ పోర్టర్ అనే ఒక మూవీ డైరెక్టర్-కెమెరామన్ ఒక సచిత్రం ద్వారా కథ చెప్పిం చాలను కున్నాడు. అయన "ది గ్రేట్ ట్రెయిన్ రాబరీ" అనే కథను తొలిసారిగా తెరకెక్కించాడు. పోర్టర్ తనకు వీలైన చోటెల్లా దృశ్యాలనుతీసి తగుపడగా సమకూర్చుచేసి దాన్నొక కథగా తీర్చిదిద్దాడు "దిగ్రేట్ ట్రెయిన్‌రాబరీ" చిత్రనిర్మాణానికైన ఖర్చు 350డాలర్లు మాత్రమే ఇది అద్భుత విజయం సాధించింది. తరువాత చిత్రనిర్మాతలు మక్కికిమక్కిగా ఈయన్ను అనుకరించారు. 1908లో డేవిడ్ గ్రిఫిత్ అనే రచయిత-నటుడు ఎడిటింగులో మరికొంత అభివృద్ధి సాధించాడు. కేవలం ఎడిటింగులోనే కాకుండా, తెర కోసం చేసే నటనకు వరవడి పెట్టాడు. రంగస్థల నటన వేరు. సినీమా నటన వేరు అని ఈయన గుర్తించాడు. నటుల హావ భావాలను కెమెరా ద్వారా ఈయన తెర కెక్కించాడు ఇందు కోసం న్యూయార్కు సిటీలో బయోగ్రాఫ్ అనే ఒక చిన్న స్టుడియో నిర్మించాడు తరువాత 20 సంవత్సరాల పాటు ప్రముఖులు నటించిన చిత్రాలన్నీ దీనిలోనే నిర్మాణమైనాయి.

1915 లో "అన్ అఫ్ ఏ నేషన్" తెర కెక్కటంతో అమెరికాలో సినీమాలు కళా ఖండాలుగా పరిగణన పొందాయి గ్రిఫిత్ తన చిరకాల అనుభవాన్ని, ప్రయోగ పటిమలను, ప్రజాపాటవాన్ని ఈ చిత్ర నిర్మాణంలో వినియోగించాడు దీని ఉన్నత ప్రమాణం. దీనిలోని అత్యద్భుత యుద్ధ దృశ్యాలు జన సంమోహం, నిర్మాణ పటుత్వం దీన్నొక అద్వితీయ చలన చిత్ర కళ ఖండంగా రూపొందించాయి. ఈచిత్రం దేశ మంతటా గొప్ప సంచలనం రేపింది ఉద్వేగాలను రెచ్చగొట్టింది పత్రికలు సంపాదకీయాలు వ్రాశాయి కొన్ని నగరాలలో దొమ్మీలు కూడా జరిగాయి.

అమెరికన్ ఫిల్మువరిశ్రమకు రెండవ ప్రపంచయుద్ధం ఎంతోమేహద కారి అయింది. యూరపులోదేశం తరువాత దేశం ఈ యుద్ధంలో మునిగిపోవటంతో, ఆ దేశాలలోని స్టూడియోలు మూతపడ్డాయి. యుద్ధంలో పోరాడే సైనికులకు రవంతైనా వినోదం కల్పించటం కోసం అమెరికా నుంచి సినీమాలు తెప్పించుకోవలసి వచ్చింది పెంటనే కొన్ని కంపెనీలు లాస్‌ఏంజలెస్ పరిసరాలలో-ముఖ్యంగా హాలీవుడ్ లో సొంతస్టూడియోలను స్థాపించుకొన్నారు. ఆ విధంగా చలన చిత్ర పరిశ్రమకు హాలీవుడ్ ప్రధాన కేంద్రం అయింది. శరవేగంతో సినీమాపరిశ్రమ ఒక పెద్దవ్యాపారం అయింది. యుద్ధకాలపు ఆర్థిక్సు అనే ఫిల్మ్‌కంపెనీ స్థాపనతో ఈ రంగంలో వ్యక్తికృషి స్థానే సమష్టికృషి ప్రారంభమైంది. ఆనాటి ముగ్గురు అగ్రశ్రేణి నటులు చార్లీచాప్లిన్. డగ్లస్‌ఫెయిర్‌బాంక్స్ మేరీ పిక్ఫర్-డైరెక్టర్ గ్రిఫిత్‌తో కలిసి తమ చిత్రాల ఎంపికికి ఒక సంస్థను స్థాపించారు. అప్పటినుంచి ఫిల్మ్ కంపెనీల పేట్లు న్యూయార్కు-స్టాక్ ఎక్స్ఛేంజీలో చోటుచేసుకొన్నాయి.

1920 లో "స్టూడియో సిస్టమ్" లోని బంధుప్రీతి పాడ్యులు చిత్రాలు వాటిలో అట్యేపృథా దుబారా, నటులను బోపిడిచేయటం గురించి ఎన్నో వత్తికలు వ్రాశాయి. ఇందులో చాలవరకు యదార్థమే అయినా ఆరోజుల్లోనే గొప్పచిత్రాలు నిర్మాణమైనాయి.

అమెరికన్ ఫిల్మువరిశ్రమ మూడు పూలు ఆరుకాయలుగా పెరుగుతున్న సమయంలో టీకీ టాకీలు వచ్చింది. ఇల్లు చేరగానే "స్నానాలు మానెడతానని తీసుకెళ్ళాడు. ఏ వుందిక్కడ - కొత్త పెడవా" అన్నాను. "అలా అనకే. అందరూ నాకు టీపోలికలే అంటారు" అన్నాడు. నిజమే మరి. ఉన్నురంటూ మంచంమీద వాలితే మాదెల్లి తమ్ముడు చెరో కాలు లాగుతున్నారు.

నా ఆకలు అర్థంచేసుకొని అడుగడుగునా ఆత్మీయతతో అనురాగంతో ప్రోత్సహించే వీరే లేకపోతే నేనేమిటి. నా కథలేమిటి !

(మిగతా 8వ పేజీలో)

కావలెను

కంబోడియన్, మలేసియన్ మరియు శ్రీ లాన్సర్లు (ఇంగ్లీషు తెలిసుండాలి) కావలెను. స్వయంగా పని చేయు కొజులలో పిలికమల్ వ్యాకింగ్ కంపెనీ. అమీరాత్ బజార్, హైదరాబాద్-6వోను: 53966 ను సంప్రదించండి.

(R-5882)

Phone: 62986
JAGRUTI
ROLLING SHUTTERS
1-7-152/2, BAKARAM, HYDERABAD

పీల్చుకోలేని పిల్లలకు పిల్లల్ని
హ్యాప్ ప్రయోగం అంగం చిన్నది. అ-పరి కాలమందు అనంత్య పి. ఇట్లు నమము నవుంసి కత్వము హెర్నియా వర్మవ్యాధులు. పోస్టుద్వారా కూడా పెద్దగా చేయబడును. పరిశీలించ (ఖుద్ద) మాత్రా వ్యాపులు అవసరేవల్ లేకుండా రండి డా॥ దేవుడు: పోస్టు:1551. మార్కెట్ గుండి పక్క తెలాలి ట్రాంబే కి.డి. కిరాణా స్ట్రీట్ మద్రాస్-17

పూర్తియౌవనం పొందండి
అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. పురుషులకు పెంటనే ప్రత్యేక గాంధి గా. రాజా ఎంపి ను సంప్రదించి కొత్త తేజాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అర్హులు కేసుల వివరంలో 12 గంటల వరకూ బాలను వేళలు ఉ॥ 9-00 నుండి రాత్రి 9-30
రాజా డిస్పెన్సరీ
స్టేషన్‌రోడ్. కాచిగూడ, ప్రభుత్వాసుపత్రి వద్ద హైదరాబాద్-27 ఫోన్ : 52519
Khan & Sons

ఆధునిక పిల్లలు
పిల్లలు యొక్క వళ్ళు, ఎముకలు పెరగటానికి పెంటలకన్న పెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజుకు 3 మ్యాన్ని, రాగిపిండి రకం కాల్షియం-శాండోజ్ 4-6 బిళ్ళలు యివ్వండి. వాళ్ళు పట్టు గట్టిపడి ఎముకలు పుష్టిపడుతుంటాయి. దాంతోబాటు వాళ్ళకు విటమిన్ సి, డి, B12 కూడా అందుతుంది.
ముఖ్య విషయం: కాల్షియం-శాండోజ్‌లో, మీ శరీరం బాగా ఉపయోగించుకుంటుందని నిపుణులు చెప్పే కాల్షియం గ్లూకోనేట్ ఉంది.
SANDOZ
పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న 4 నెలలలో బాలా ఎక్కువగా పరిమాణం కాల్షియం నిల్వలు చేసింది.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
CACARS*4T

NEW Oriental silk Mills
P.No: 34828
OPP: GANDHI MEDICAL COLLEGE BASHEERBAGH HYDERABAD
B.A.P

మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి ?
32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!
పిల్లల యొక్క వళ్ళు, ఎముకలు పెరగటానికి పెంటలకన్న రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే పిల్లలకు రోజుకు 3 మ్యాన్ని, రాగిపిండి రకం కాల్షియం-శాండోజ్ 4-6 బిళ్ళలు యివ్వండి. వాళ్ళు పట్టు గట్టిపడి ఎముకలు పుష్టిపడుతుంటాయి. దాంతోబాటు వాళ్ళకు విటమిన్ సి, డి, B12 కూడా అందుతుంది.
ముఖ్య విషయం: కాల్షియం-శాండోజ్‌లో, మీ శరీరం బాగా ఉపయోగించుకుంటుందని నిపుణులు చెప్పే కాల్షియం గ్లూకోనేట్ ఉంది.
SANDOZ
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
CACARS*4T